


# నిస్వార్థ సేవకు..

## లయన్ సి.హెచ్.వి శివప్రసాద్‌కు కీలక బాధ్యతలు

# దక్కిన సత్కారం



## నల్గొండ ఉమ్మడి ఖమ్మం జిల్లా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్‌గా ఏకగ్రీవం

- ప్రజా సేవకు నా జీవితం పూర్తిగా అంకితం
- లయనిజంలోనే నా చివరి శ్వాస వరకు కొనసాగుతా
- లయన్ సి.హెచ్.వి శివప్రసాద్
- అపదని ఎవరొచ్చినా కాదనకుండా సహాయం చేసే వ్యక్తి శివప్రసాద్
- సి.హెచ్.వి శివప్రసాద్ సేవలు కొనియాడిన లయన్ రాయల శాంతయ్య




**శామ్, మార్చి06(కెరటం ప్రతినిధి)**

నల్గొండ జిల్లాలో జరిగిన ఇన్స్పైరి వార్షిక సమావేశంలో 100% మండేట్ ఇచ్చి 2023-2024 సంవత్సరానికి నల్గొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లా "డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా లయన్ సి.హెచ్.వి శివప్రసాద్ ఏకగ్రివంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా లయన్ రాయల శాంతయ్య మాట్లాడుతూ మన డిస్ట్రిక్ట్ 320ఈ అర్థవంతమైన సేవ కార్యక్రమాలు చేయాలంటే అత్యంత సమర్థుడైన నాయకుడు కావాలని, ఎవరైతే 365 రోజులు సంస్థకు అందుబాటులో ఉంటారో, ఎవరైతే ముందు నిలబడి తన తోటి వారిని ఉత్తేజపరుస్తారో, ఎవరైతే సొంత లాభం పక్కన పెట్టు త్యాగాలకు సిద్ధపడతారో వారే మన డిస్ట్రిక్ట్ 320ఈని లయనిజాన్ని మరింత ఉన్నత స్థానానికి తీసుకువెళ్ళి మరింత గుర్తింపు తీసుకునిరాగలరన్న నమ్మకం, అన్నీ అర్హతలు ఉన్న ఆదర్శవంతమైన వ్యక్తి గవర్నర్ లయన్ సి.హెచ్.వి శివప్రసాద్ అన్నారు. వ్యక్తిగత కార్యకలాపాలకు అతి తక్కువ సమయాన్ని వెచ్చించి సేవే తన పరమపథిగా లయనిజంలో చేరి ఎక్కువ సమయాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారన్నారు. ఎవరు ఏ సమయంలో సలహాలడిగినా విసుగు చెందక సలహా ఇస్తారని, ఆపద అంటూ ఎవరైనా తన వద్దకు వస్తె కాదు అనకుండా సహాయం చేస్తారని, అతడు అన్నీ క్లబ్స్ కి అప్తడని లయన్ రాయల శాంతయ్య తెలిపారు.

అనంతరం లయన్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సేవలో నాదైన కృషి ఫలితమే తనను గవర్నర్‌గా చేసిందని, అందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. 2002వ సంవత్సరంలో లయన్స్ క్లబ్‌లో చేరడం జరిగిందని గుర్తు చేశారు. 2004-2005 క్లబ్ సెక్రెటరీగా, 2005-2006లో క్లబ్ ప్రెసిడెంట్‌గా, 2008-2009లో జోన్ చైర్ పర్సన్ గా, 2011-2012లో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్, 2012-2013లో డిస్ట్రిక్ట్ సెక్రెటరీగా, 2013-2014 లో డీస్టిక్ క్యాబినెట్ సెక్రెటరీగా, 2014-2017 లో డిస్టిక్ జీఎల్‌టీ కో ఆర్డినేటర్‌గా, 2017-2018లో డిస్టిక్ జీఎంటీ కోఆర్డినేటర్‌గా, 2019-2020లో డిస్టిక్ జీఎస్‌టి కోఆర్డినేటర్‌గా, 2021-2022లో రెండో వైస్ గవర్నర్‌గా, 2022-2023లో మొదటి వైస్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ బాధ్యతలలో అనేక ప్రజా సేవ కార్యక్రమాలు చేశానని, ప్రజలకు సేవ చేయడం నాకు చాలా సంతోషంగా ఉంటుందని, అనేక పేద వారికి ఉపాధి అవకాశాలు కల్పించానని, సేవే మార్గంగా ముందుకు వెళుతున్నానని తెలిపారు. అందుకు గాను 2004-2005 బెస్ట్ కమిటెడ్ సెక్రెటరీగా, 2005-2006 బెస్ట్ ప్రెసిడెంట్‌గా, 2011-2012 బెస్ట్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్ పర్సన్‌గా, 2012-2013 బెస్ట్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీగా అవార్డులు లభించాయని తెలిపారు. 2013-2014 ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ అప్రికేషన్ సర్టిఫికేట్, 2015-2016 ఇంటర్నేనల్ ప్రెసిడెంట్ ఆప్రికేషన్ సర్టిఫికేట్, 2015-2016 ఇంటర్నేనల్ ప్రసిడెంట్ మెడల్, 2016-2017 ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ లెండర్షిప్ మెడల్ వంటి పురస్కారాలు లభించాయని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోవు రోజుల్లో లయనీజంలో ప్రజా సేవకు నా జీవితం పూర్తిగా అంకితం చేస్తానని, అదే విధంగా ఇన్స్పైరి వార్షిక సమావేశంలో నాకు 100% మాండేట్ ఇచ్చి 2023-2024 సంవత్సరానికి గవర్నర్‌గా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞలు తెలియజేస్తున్నాను అని "గవర్నర్ లయన్ సి. హేచ్.వి శివప్రసాద్ తెలిపారు.



